# పండుగ ప్రయాణం



రచన ; శ్రీ సి. తమ్మిరాజు

పెళ్ళాన్ని పండక్కి అత్తగారింటికి పదిరోజులవుముందే పంపించి కొబ్బరికాయలు, కోడి గ్రుడ్డు సమర్పించుకొని నాలుగు రోజులు 'కాకా' కొట్టి ఆఫీసరుదగ్గర ఆరు పూటలు సెలవు మంజూరుచేయించుకొని సిటీపోలీసుగారు ఎదురైనా, బోడిప్పను చూడకుండా రైలు పోతుందని 'రయ్యి' మని మన అనంతరావు రైల్వే స్టేషన్‌లో పడ్డాడు ఆ మొహానికి నేరోక లేఫేంటు. బిగుతు బ్లౌజు185 రూ॥ లేతగాడైన 500 రూ॥ లేతగాడిలాగతయారయ్యి బెజవాడ పాస్ట్ ప్యాసింజరు బండికి మూడవతరగతి టిక్కెట్టు కొని ప్లాట్‌ఫారంమీదకు వచ్చాడు. ఇంతలో ట్రైన్ వచ్చేసింది. నెమ్మదిగా చొరవచేసి ఊబిలోదిగబడ్డట్టు బండిలో కాలుమోపాడు. ఎలాగైతేనేం రాత్రి 9 గం॥ బెజవాడ ప్లాట్‌ఫారంమీద మన అనంతం అనే సరుకుని పడేసింది. ఒకప్రక్క హోరుమని వర్షంపడుతోంది. ఆవిడ గారి దగ్గరికి వెళ్ళాలని ఆరాటం. ఆఫీసరులాగా వాన అడ్డు. అనంతం మనస్సు ఒక్కసారి గిలగిలలాడింది.

సర్లె అని ప్లాట్‌ఫారం మీద వింతలు చూడటానికి బయలుదేరాడు. ఏం ప్లాట్‌ఫారమో ? పళ్ళు చేపల కంపు. పాడయిపోయిన పళ్ళ బుట్టలు. చేతిమామూళ్లు పడేవరకు కదలని సరుకులతో నిండిపోయిందిప్లాటుఫారం. అలా ఆలోచిస్తూ ఆలోచిస్తూ... వెళ్తున్న మన అనంతం సడన్ బ్రేక్ పడ్డట్టు టక్కున ఆగిపోయాడు.

"అబ్బ ! ఏం బ్యూటీ ! ఫారిన్ గర్లా ? దేవతా స్త్రీయా ? టైట్‌గా బిగించివున్న ఆ అవయవాలు. ఆ గేడు. వర్షంపడుతూన్న ఆ నల్లని కళ్ళజోడు. అబ్బ ! అబ్బ !! అనంతం ! ఒరేయ్ ! ఒక్క నవ్వు నవ్వితే నీ జీవితం ధన్యమయ్యిందిరా' అని మనస్సు మధురస్వప్నాలు కంటూ...అనుకుంటూ బ్రహ్మాండమైనఫోజుకొడుతూ... కొడుతూ కాళ్ళకడ్డంగావున్న వేగనుబుట్టల్ని తన్నేసి ధబేల్మని పడ్డాడు బుట్టలన్ని క్రిందపడి పళ్ళు చిదిగి పోయాయి. పడరాని యమయాతన పడుతున్నాడు. లేవడానికి. ఎలాగైతేనేం, పదిమంది పైకి లేవదీసే సరికి స్టేషనంతా ఒక్కసారి ఫక్కున నవ్వింది. ఇంత అవమానం పొందిశా ఆ అమ్మాయి నవ్వుతోందో లేదో అని చూసాడు. పగలబడివిరగబడి నవ్వుతోంది. వెనుకటి ప్రేమంతాపోయి కోపంలోకి దిగబడ్డది. కాని ఎవరి మీద చూపెడతాడు. అత్తమీదకోపం దుత్తమీద చూపినట్లు పోర్టరు లైసెన్స్ కూలీని పిలిచి......

'ఓయ్ ఏమిటయ్యా ! ఏమిటిది ? ఇదేనా స్టేషన్ వుండే తీరు !

అసలు మీ స్టేషన్ మాష్టరు ఎవరు ? 'పేరు చెప్పు' అని ధీమాగా దర్జాగా, హుందాగా అడుగుతున్న మన అనంతానికి జవాబైనా చెప్పకుండా చూస్తున్నాడు లైసెన్సు కూలీ.

'ఇదిగో ! నిన్నే ఏమిటా పిచ్చిచూపులు. ఈ బుట్టలు అడ్డంగా వుండకుండా తీయించమని చెప్పు. లేకపోతే రిపోర్టు రాసెయ్యగలను.' అని ఓసారి గట్టిగా అన్నాడు. వెంటనే హీరో ఫోజుపెట్టి ఆ బ్యూటీ గర్లువైపు చూశాడు. కాని ఇంతలోనే మన అనంతం చెయ్యిపట్టుకొని ఎక్కడికో తీసుకెళ్తున్నాడు లైసెన్సుకూలీ. ఒక్కసారి అనంతం కాళ్ళు ఎదురుగుండా 'స్టేషన్ మాష్టరు ఆఫీసు, అన్న బోర్డుచూసి ఆగిపోయాయి. గుండె గుభేల్ మంది. వెంటనే కూలితో_

'ఏయ్ ! ఏదో అన్నానుగాని స్టేషన్ ఎలాగుంటే మనకెందుకయ్యా !' అన్నాడు వెకిలినవ్వుతో...

'అబ్బెబ్బె ! ఇందాక అన్నది మాష్టరుగారితో చెప్పి వెళ్ళండి పోర్టరు సమాధానం,

'అబ్బె' ! నాకెందుకయ్యా ! ఏదో జారిపడ్డానుకదా' అని అన్నాను. దానికేంగాని నా పని చూసుకొని వస్తాను అని నెమ్మదిగా క[redacted]

ఆ చెప్పేదేదో మాష్టరుగారితోనే చెప్పండి సాగాడు పోర్టరు.

ఇక వాడికి మామూలు పెడితేగాని వదలడని చేతిలో రూపాయ పెట్టాడు. ఇంతలో వెనుకనుంచి స్టేషను మాష్టరువచ్చి 'ఏమిటిరా పుల్లయ్య స్టేషన్ మాష్టరుతో చెప్పమంటున్నావు ?' అన్నారు. రూపాయ తీసుకొని మరి విషయమంతా చెప్పేశాడు పోర్టరు కూలీ. లోపలికి రావోయ్ ! నీతో మాట్లాడాలి అంటూ వచ్చుకుండా పట్టుకొని లోపలికి వెళ్ళాడు.

'పుల్లయ్యా అతన్ని లోపలకిపంపించు' యముడులాగా మేష్టరి కేకవినపడగానే ఆలోచిస్తున్న అనంతంని లోపలికి తోసాడు పోర్టరు.
అంతే బోనులో ఎలకలాగా పడ్డాడు.

'ఊ ! నీ పేరేమిటి ? ఈకాగితంమీద స్టేటుమెంటు వ్రాసి యివ్వు' స్టేషన్ మాష్టరు గంభీరంగా అన్నారు.

అదేమిటి సార్ ! స్టేటుమెంటు ఎందుకండి ? త్రోవలో అడ్డంగా వున్నాయకదా అవి తీయించమన్నానంతే.

'అంతేనా'

'అంతేనండి' అమాయకంగా అన్నాడు.

'ఏమిటయ్యా అంతే ?' ఆ పళ్లన్ని ఇప్పుడు చిదిగిపోయాయి. డబ్బులు ఎవరిస్తారయ్యా ? మర్యాదగా 50 రూ॥ అక్కడపెట్టి కదులు, లేకపోతే పోలీసుల వరకు వెళ్ళవలసివస్తుంది. జల్లుమంది అనంతం గుండె. కళ్ళుతేలేసాడు. బోడిమావ్మను తిట్టుకున్నాడు. తన జేబులో టిక్కెటుడబ్బులుపోగా మిగిలిన 15 రూ॥లలో 1 రూపాయ పుల్లయ్యకిచ్చాడు. అయినా మరోసారి ప్రయత్నిద్దామని_

'అబ్బే ! పళ్లు కుళ్ళిపోయినవేనండీ. క్రిందపడిపోయి చిదిగిపోయాయి. నేను ఒక్కొక్కపండు రాయిపెట్టి చిదగ్గొట్ట లేదండీ' మరింత అమాయకంగా అన్నాడు.

'పాపం నువ్వు చిదగ్గొట్టలేదన్నమాట'

లేదండీ ! మరిక వస్తానండీ వెళ్ళబోయాడు.

'పుల్లయ్యా ! 244 పోలీసుని ఒకసారి పిలు'
అంతే ముందుకెళ్ళె కాళ్ళు వెనక్కి' స్వేచ్ఛగా వ్రేలాడే చెయ్యి జేబులోకి వెళ్ళాయి. స్టేషన్ మాష్టరు టేబిలు మీద పదిరూపాయలనోటు పడ్డాది.

'మిగతాడబ్బు' ఖంగుమంది కంఠం.

సార్ సార్ బుద్ధి గడ్డితిని నోరుజారి అన్నాను సార్ ! అత్తవారింటికి పోతున్నాను. నాదగ్గర 4 రూ॥ తప్ప ఇంకేమి లేదుసార్ !

'అదేం లాభంలేదయ్యా ! ముందుడబ్బుపెట్టి తర్వాత కదులు' ఇంతలో ఎఱ్ఱటోపీ కనపడ్డాది. ఈన్న నాలుగు రూపాయలు టేబిలుమీద పడేశాడు అనంతం,

సార్ ఈ 20 పై. లుంచుకుంటానుసార్ అన్నాడుగాని పోలీసు మాత్రం జేబులు శుభ్రంగాతడిమి ధర్మానికిచ్చినట్లు ఆ 20 పై. చేతిలోపెట్టి వదలాడు.

బోనులోని ఎలక పైకొచ్చింది.

ఛ !ఛ ! వంకాయల బేరమాడినట్లు నెమ్మదిగా గుంజాడు, ఈ అవినీతి పెరిగిపోబట్టే దేశమిలాగుంది. అయినా నా ఖర్మ ఏంచేయను, అని చేతకాని మాటలాడుకొని ఒకప్రక్క కుళ్ళిన అరటిపండుని 10 పై. ఇచ్చి కొనుక్కొని తిన్నాడు. రాత్రి ఒంటి గంట అయిందికదా కునుకు తీద్దామనుకున్నాడు. వర్షం ఆసలు తగ్గలేదు. ఒక ప్రక్క చలి. ఇప్పుడు అత్తవారింట్లో వుంటే ! అబ్బ.........ఏం చాన్సు .....అంతటితో వదిలిందా ? 'పెళ్ళియినవాడివి ఆడవారివైపు చూడకు' అని మనస్సు ఎంతో మొరపెట్టినా వినకుండా చూసినందుకు 14 రూ॥ దండుగ. ఒక్క చూపుకి 14 రూపాయలు. పడుకుందామంటే అణా వేడకి కక్కుర్తిపడే టి. సి. ల గొడవ. ఎలాగైతేనేం యమలోకంలో గడిపినట్లు రాత్రంతాంగడిపి తెల్లవారినతరువాత అత్తగారిల్లు అన్వేషణకి బయలుదేరాడు.

కనకదుర్గ గుడివీధిలోంచి ఒ సందులో పాడయిపోయిన కొళాయిదగ్గర 1930లోకట్టిన వరాల పాపయ్య



# టర్నర్ జెట్ పంప్స్ & మోటారులు.

(జెట్ పంప్ స్పెషలిస్ట్)

మోటారులు;— $\frac{1}{2}$ H P. నుంచి [redacted]

పంపులు;— $1'' \times \frac{3}{4}''$, $1\frac{1}{2}'' \times 1\frac{1}{4}''$
$2'' \times 1\frac{1}{2}''$, $2\frac{1}{2} \times 2''$

: తయారించువారు :

TURNER ENGINEERING COMPANY

P. N. PALAYAM : : COIMBATORE-18.

గారికొంపలోఉన్నారు అత్తగారు. ఇది ఎడ్రసు. రాత్రి బెజవాడ పట్టణం నీటిలో తేలుతోంది. మునుతులలోతు నీటిలోంచి నడుచుకు వెళుతున్నాడు. ఒక దగ్గరరోడ్డు తగిలింది. టీవిగా నేరోకట్ ఫాంటుతో నడుస్తున్నాడు. ఒక్కసారిగా అనంతం కాళ్ళు 180* సరళా రేఖ అరటిపండు తొక్క మహత్యం. పడిపోయిన తన్ను చూసి జనం పక పక నవ్వుతున్నారు. అతను లేచినిలబడగానే నవ్వు లెక్కవయ్యాయి. కారణం ? మనవాడి నేరోఫాంటు వెనుక పార్టు బరీషయ్యింది. లోపల డ్రాయరుకూడా లేదు, ఊరికే సిగ్గుపడిపోతున్నాడు. దగ్గరవు లాకొక్కని ఒక సందులోంచి నడుస్తున్నాడు. అత్తవారిల్లుకూడా అడగటానికి సిగ్గుపడిపోతున్నాడు. కాలవలాంటి వీధిలో ముతుకు లోయ నీటిలోంచి ప్రయాణం చేస్తున్నాడు. గాడ్ ! ఒక్కసారి పీకలోతు నీరు వచ్చేసింది.

'ఇకేమిటిరా భగవంతుడా ! కొంపముంచి కృష్ణానదిలో దిగిపోలేదుకదా' అని చేతులతో తడిమితే నేల తగిలింది. అప్పుడు తనున్నది డ్రెయినేజిలోతులు అని గ్రహించాడు.

అవమానాలతో పడిపోయిన అనంతం పైకివచ్చి ఒక సందులో ఎవరూ లేకుండా చూసి డ్రస్సు మార్చుకున్నాడు. డ్రస్సులు లేవుగా. పెళ్ళాంచేత ఒక జత పంపి టిప్ టాప్ గా రెండుచేతులూ ఊపుకుంటూ బయలుదేరాడుకదా ! అంచేత ప్రాయశ్చిత్తం ! మన అనంతం అవతారం పూర్తిగా మారిపోయింది. ఫేంటు గోచీ అయ్యింది. బికారిలా తయారయ్యాడు. ఎలాగైతేనేం ! అత్తగారిల్లు 10 గం॥ తెలుసుకున్నాడు. తలుపుతట్టాడు బావమరది తలుపుతీసి_

'పోవయ్యా ! పనిపాటులేకపోతేసరి. దుక్కలాగున్నావ్ ! అడుక్కోవడం నేర్చుకున్నారు బాగా' అని 'ధభేలు' మని తలుపు వేసుకొని లోపలికి పోయాడు. అనంతంకి మతిపోయింది. అయినా తన అవతారం అనంతంలాగున్నదా ? లేదా ? సందేహం వచ్చింది. అయినా యిది మన అత్తవారిల్లేనా ? తన బావమరదేనా ఇప్పుడొచ్చినతను ? అతడు రామంగాడేనా ?

ఇంతలో లోపల్నించి ఏవోమాటలు విన్పిస్తున్నాయి. చెవిని తలుపుదగ్గర పెట్టాడు.

'ఎవరురా తలుపు తట్టింది ?' ప్రశ్న.

'ఎవడో అడుక్కుతినే వెదవ' జవాబు.

అనంతం పళ్ళు పటపటపడేయి.

ఇంకా అల్లుడనుకొన్నాను. అసలు రాడేమో ? బావమరది సమాధానం.


బనియన్ల తయారింపులో...

'కటావ్' ఒక ప్రత్యేకత.




అన్ని ఋతువులలోనూ హాయినిచ్చును.

వివరములకు:

కటావ్ నిట్టింగ్ మిల్స్

ధారాపురం రోడ్డు ;; తిరుపూరు-2.


'ఊరుకోరా' ! మా ఆయన తప్పకుండా వస్తారు, వర్షంకదా ! ఆయన పెద కలెక్టరులాగ తయారయి వస్తారు. నన్ను చూడందే ఒక్కనిముషంకూడా వుండలేరు. భార్యమాటలు చెవినపడ్డాయి.

'ఆహా ! తన భార్య వసంతంలాంటి చల్లనిమాటలు. నేనంటే ఎంత ప్రేమ. ఆ మాటలు వినగానే అనంతం ఒళ్ళు కామంతో, మోహంతో కంపరమెత్తిపోయింది, పరవశంతో తేలిపోయింది. కళ్లు పూర్తిగా మూసుకుపోయి అప్పుడే బజారునుంచివస్తున్నమామగార్ని గట్టిగా కౌగలించాడు.

ఇంకేముంది 'దొంగ ! 'దొంగ' అని పెద్ద కేకలు. గబ్బున తలుపుతీసి బావమరది మనవాడికి బడితపూజచేసే సమయంలో 'మావా అని కేక పెట్టాడు. అంతే భర్తగార్ని పోల్చి అనంతం భార్య నెమ్మదిగా లోపలికి తీసుకెళ్ళి రాజభోగాలలో తేల్చింది.

ఇప్పటికికూడా అనంతంకి ఆ పండుగ ప్రయాణం తల్చుకుంటే నవ్వూ ఏడుపూ రెండూ వస్తాయి.